02ATP28_02ATP28.qxd 28-03-2024 PM 11:30 Page 1



# పిసిసి అధ్యక్షురాలిని కలిసిన పుట్టపర్తి లక్షినారాయణ



వైయస్ షర్మిలను కలిసిన లక్ష్మినారలయణ

**పుట్టపర్తి రూరల్ మార్చి 28 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటిచెయడానికి అభ్యర్థిత్వన్ని దరఖాస్తు చేసుకున్న కె లక్షినారాయణ పిసిసి అధ్యక్షరాలు షర్మిలను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దశాబ్దాల కాలంనుండి వైయస్ కుటుంబానికి విధేయుడైన ఆయన తన కోడలిని పుట్టపర్తి కాంగ్రెస్ అభ్యర్దిగా సీటు దక్కించుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఏళ్లతరబడి వైసిపి కి ఎనలేని సేవలు అందించిన తగిన గుర్తింపు రాకపోవడంతోనె పార్టీకి రాజినామా చేశారన్నారు. షర్మిలపై గల నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకోసవ పనిచేయడానికి సిద్దపడినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వైయస్ మిజయమ్మను సైతం కలిసి తన పార్టీకి చేసిన సేవలు వివరించినట్లు సమాచారం. ఈ సందర్బంగా వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో బిసి లకు తగిన గుర్తింపు ఇచ్చి, బిసి అభ్యర్థిత్వాలను పరిశీలించి, తగిన నిర్ణయం తీసుకొనునట్లు తెలిపారన్నారు. తాము కూడ బిసి అవడంతో తప్పక తన కోడలికే దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శతాబ్ధల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి అభ్యర్థిగా అధిష్టానం ఎవరికి కేటాయిస్తుందో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

# 31న వైకాపా మడకశిర నియోజకవర్గం బెంగళూరు కార్యకర్తల సమావేశం



హలుకూరు కాంతరాజు

**అమరాపురం, మార్చి 28, ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గం బెంగళూరు వైసిపి కార్యకర్తల సమావేశం ఈ నెల 31న ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెస్ రామయ్య లేఔట్, వీడియో పూర్ణ ప్రజ్ఞ స్కూల్ రోడ్డు దగ్గర నగసంద్ర మెట్రో స్టేషన్‌లోని మాజీ ఎమ్మెల్యే ఆర్, మంజునాథ్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వైకాపా బీసీ సమితి ఉపాధ్యక్షులు హాలుకూరి కాంతరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పోకుల అశోక్ కుమార్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు నవీన్ నిచ్చల్, మల్లు ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపి అభ్యర్థి శాంతమ్మ మరియు మడకశిర నియోజకవర్గ నాయకులు విచ్చేయుచున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ హీజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 30న జయహో బీసీ కార్యక్రమం



శివకుమార్ యాదవ్

**అమరాపురం, మార్చి 28, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం నందు ఈ నెల 30వ తేదిన మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి ఇంటి ఆవరణంలో మధ్యాహ్నం రెండు గంటలకు జయహో బీసీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు శివకుమార్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గం టిడిపి, మీజేసి, జనసేవ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ మరియు మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ జడ్పిటిసి నరసింహామూర్తి సమక్షంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలెగెదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# నేడు మండల వైసిపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్

**అమరాపురం, మార్చి 28, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వైయాస్సార్ సర్కిల్ నందు వైసిపి పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభోత్సవం చేయనున్నట్లు మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షులు నవీన్ నిచ్చల్, మడకశిర నియోజకవర్గ పరిశీలకుడు పోకుల అశోక్ కుమార్, ఎన్నికల పరిశీలకులు మల్లు ప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, నియోజకవర్గ ముఖ్య నాయకులు విచ్చేయునున్నారు. కావున ప్రజా ప్రతినిధులు, అన్ని కూలాల కార్పోరేషన్ డైరెక్టర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటి ఏజెంట్లు, బూత్ కమిటి సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందింగా కోరారు. అనంతరం వీరశైవ కళ్యాణ మండపం నందు పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్న తెలిపారు.

# సొంతగూటికి వైసీపి కుటుంభాలు



కండువావేసి పార్టీలోకి అహ్వానిస్తున్న ఎంపిపి

**బ్రహ్మసముద్రం మార్చి 28 ప్రభాతవార్త,**

మండంలోని పిల్లలపల్లి గ్రామానికి చెందిన 33 కుటుంభాలు తెలుగుదేశం మండల నాయకుల అధ్వర్యంలో తెదేపాలోకి చేరారని అమిలినేని సురేంద్రబాబు కండువావేసి పార్టీలోకి చేరారని చేస్తున్న ప్రచారంకు స్పందించిన ఎంపిపి కంభ ం చంద్రశేకర్‌రెడ్డి పార్టీలోకి చేరిన వైసీపి శ్రేణులను భుధవారం సాయంత్రానికే కళ్యాణదుర్గం బోయ తిప్పేస్వామి అధ్వర్యంలో ఎంపిపి పార్టీలో అహ్వానించి వారికి కండువావేసి సోంతగూటికి చేర్చుకోని వైసీపి కార్యకర్తలు భలంగానేవున్నారు అని నిరూపించామని అన్నారు.

# ఓటు వినియోగానికి గుర్తింపుకార్డు తప్పనిసరి

**రాయదుర్గం, మార్చి 28 ప్రభాతవార్త**

ఓటు హక్కును వినియోగించుకోనే ఓటర్లు తప్పనిసరిగా ఏదైన ఒక గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వేంట తిసుకురావాలని ఈఅర్ఓ కరుణకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటింగ్ సమయంలో ఓటర్లు 12 రకాల గుర్తిపు కిర్డులలో ఓటర్‌కార్డు, అదార్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్, ఉపాదిహామికార్డు, పెంక్షన్‌బుక్, యంప్లాయిస్ కార్డు విటిలో ఎదైన ఒకటి పోలింగ్ కేంద్రంకి తీసుకోని వేల్లి ప్రిసిడింగ్‌అదికారికి చూపించి ఓటు వేయాలన్నారు. అలాగే ఎన్‌అర్‌ఐ వారు తమ పాస్‌పోర్టును చూపించి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఇఅర్ఓ విజ్ఞప్తి చేశారు.

## సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నేతలు



కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వైసీపీ టిడిపి కార్యకర్తలు

**మడకశిర టౌన్, మార్చి 28 ప్రభాతవార్త**

సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ నీల కంఠాపురంరఘువీరారెడ్డి సమక్షంలో గురువారం పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పాలక వైకాపా, ప్రతిపక్ష పార్టీ టిడిపి పాలనతో విసిగి వేసారిన రొళ్ల మండలంకు చెందిన పలువురు ప్రజానేత, మడకశిర ప్రాంత అభివృద్ధి కారకులు రఘువీరా, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరి రాకను పురస్కరించుకొని రఘువీరా స్వహస్తాలతో పార్టీ కండువా వేసి ప్రతి ఒక్కరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కలియతిరిగి క్షేత్రస్థాయి గ్రామాలకు వెళ్లి ప్రతి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్‌గెలుపు కోసం ప్రచారం చేపట్టి ఆయన గెలుపుకు శక్తి వంచన లేకుండా పాటుపడతామని పార్టీ పిరాయించి వచ్చిన శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రొళ్ల మండల పార్టీ కన్వీనర్ గౌడప్ప, మడకశిర మండలం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు గంగులవాయి పాళ్యం ప్రభాకర్‌రెడ్డి, బచ్చలయ్య పాళ్యం నరసింహా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ఆవరణంలో ద్విచక్ర వాహనం చోరీ



వాహనం చోరీ చేస్తున్న దృశ్యం

**మడకశిర టౌన్, మార్చి 28 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి, విఆర్ఓ శషాంక్ ద్విచక్ర వాహనం చోరీకి గురి అయినట్లు బాధజతుడు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి విఆర్ఓ శషాంక్ తమ ఫ్రెండ్‌కు ఆరోగ్య బాగాలేకపోవడంతో మడకశిర పట్టణం లోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకుంటున్నారన్న విషయం తెలుసుకున్న విఆర్ఓ శష్యాంక్ అతనికి చెందిన ద్విచక్ర వాహనంలో పరామశించడానికి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడు. ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో ద్విచక్ర వాహనాన్ని వదిలి పది నిమిషాలు తర్వాత వచ్చి చూడగా ద్విచక్ర వాహనం కనిపించకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. అయితే ఆసుపత్ర ఇ ఆవరణంలో గల సిసి పుటేజ్‌లను పరిశీలించగా ఇద్దరు గుర్తు తె లియని వ్యక్తులు ఆ ద్విచక్ర వాహనాన్ని దొంగలించుకుని పోయినట్లు దృశ్యాలు కనిపించాయని బాధజతుడు తెలిపారు. విఆర్ఓ శషాంక్ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న సెక్యూరిటీలు లేకపోవడం వల్లనే నా ద్విచక్ర వాహనాన్ని దొంగలించారని ఆర్ఎంఓ దివాకర్‌కు ఫిర్యాదు చేశారు. ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ దివాకర్‌కు వివరణ కోరగా.. ప్రభుత్వ ఆసుపత్రిలో ద్విచక్ర వాహనం వదిలేటప్పుడు ద్విచక్ర వాహనదారుడు చూసుకోవాలి కదా మా సెక్యూరిటీకి ఏం సంబంధం ఉన్నది అని మా ఆసుపత్రికి ఒక్కరే సెక్యూరిటీ ఉన్నారంటూ డొంక తిరుగుడు సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందని ద్విచక్ర వాహన బాధజతుడు వాపోయారు. ప్రభాతవార్త ఆర్ఎంఓ దివాకర్ వివరణ కోరగా ఇలా సమాధానం తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు ద్విచక్ర వాహనాన్ని వదిలేటప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించి ద్విచక్ర వాహనం వదిలారని తెలిపారు. ఇందులో మా సెక్యూరిటీ మా ప్రభుత్వ ఆసుపత్రికి ఒకరే ఉన్నారని సెక్యూరిటీకి ఏమి సంబంధం లేదని ఆయన వివరణ తెలిపారు.

# అయ్యప్పస్వామి గుడికి మొదటి మెట్టుకు పూజ



అయ్యప్ప దేవాలయం నిర్మాణం జరుగుతున్న దృశ్యం

**అగళి, మార్చి 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నర్సాంబుది గ్రామంలో సాక్షాత్తు అయ్యప్ప స్వామికి కొండలను ఎక్కి దేవుని దర్శనం చేసుకునే విధంగానే చిన్న కొండపై నర్సాంబుది గ్రామంలో రాళ్లతో అయ్యప్పస్వామి గుడి నిర్మాణాన్ని చేపట్టారు. ఇప్పటికే దాదాపు 57 లక్షల రూపాయలు రాళ్లకు, పునాది నిర్మాణానికి భక్తులు ఖర్చు పెట్టారు. అయ్యప్పస్వామి గుడి నిర్మాణానికి ప్రత్యేకంగా అయ్యప్ప స్వామి అంటే 18 మెట్లు ఎక్కడం. అనంతరం స్వామి దర్శనం చేసుకోవడం జరుగుతుంది. ఆ విధంగానే నర్సాంబుది గ్రామంలో చిన్న కొండపైన అయ్యప్పస్వామి గుడి నిర్మాణాన్ని చేపట్టడం అందులో మొదటి మెట్టుకు పూజా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కేరళలో అయ్యప్పస్వామిని దర్శించిన అనుభూతి క లిగే విధంగా ఇక్కడ నిర్మాణం చేపట్టడం కొసమెరుపు.

# కెజిబివి పాఠశాలలో దరఖాస్తులు చేసుకోండి



కెజిబివి ప్రిన్సిపాల్ లక్ష్మి

**గుడిబండ, మార్చి 28 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని కరికెర గ్రామంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాయలంలో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి గ్రూపులో 40 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నాయని ఈ సీట్ల భర్తీ కోసం ఆసక్తి కలిగిన విద్యార్థినులు ఏప్రిల్ 11వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ అలాగే దారిద్ర రేఖకు దిగువన ఉన్న విద్యార్థులతోపాటు అనాధ పిల్లలు, డ్రాపౌట్ అయి ఉండి బడి బయట ఉన్నపిల్లలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎట్టి గంగప్పకు నివాళులు అర్పిస్తున్న తహాశీల్దార్

**బ్రహ్మసముద్రం మార్చి 28 ప్రభాతవార్త**

మండంలోని ఎరడికెర గ్రామానికి చెందిన ఎట్టి గంగప్ప అనారోగ్యంలో మృతి చెందారు. విషయం తెలుసు కొన్న తహశీల్దార్ ఈశ్వరయ్య, అర్ఐ నాగిరెడ్డి, విఅర్ఓ లాలూ స్వామి గంగప్ప పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వంనుండి వచ్చే దహన సాంస్కారానికి రూ 5000 మృతుని కుటుంభంకు అందించారు.



ఎట్టి గంగప్పకు నివాళులు అర్పిస్తున్న తహాశీల్దార్

# పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేస్తాం

## -పల్లె సింధూరరెడ్డి

**పుట్టపర్తి టౌన్ మార్చి28ప్రభాతవార్త**

రానున్న 2024 ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి తెలిపారు. గురువారం ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగరవేయడం ఖాయమని జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత మొదలైదన్నారు. 2024 నాటికి రాష్ట్రంలో పూర్తిగా మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్‌రెడ్డ, మద్యపాన నిషేదం చేయకపోగా తన స్వంత బ్రాండ్‌లతో నాసిరకమైన మధ్యన్ని విక్రయిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారన్నారు. ఈ సందర్బంగా సింధూరరెడ్డి జగన్ నిరంకుశ పాలనను ఎండకట్టారు. వ్యివస్థలో మార్పు, విధానాలలో మార్పును ఏపి ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మన యువత భవితకు కావసిన నమ్మకం భరోసాను ఈ జగన్‌రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేరని రాష్ట్రన్ని అప్పుల పాలు చేశారన్నారు. 1వ తారికు నాటికి తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికి సకాలంలో వేతనాలు అందుతాయి అన్నారు. ఫిచన్ దారులకు ప్రతినెల ఒకటవ తారికు నాటికి ఫెంక్షన్ అందుతుందని కూటమి వ్యక్తిగత ప్రయోజనాలు కాదని దివాలతీసిన రాష్ట్రాన్ని అభివృద్ది పథంలో నడపిచడమే లక్ష్యంతో మూడు పార్టీలు జత కట్టాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాతా నుంచి ఇప్పటి వరకు ఏడు సార్లు కరెంటు చార్జీలు పెంచారని కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీల పెంపు ఉండదని హామీ ఇస్తామన్నారు. పేదవాడి కడుపు నింపే అన్నా క్యాంటీన్ లను అధికారంలోకి వచ్చిన వెంటనే తెరుస్తానని అదేవిధంగా మద్యపానాన్ని నిర్మూలిస్తానన్న జగన్ మాట మరిచాడని గంజాయి, డ్రగ్సలేని రాష్ట్రంగా అంధ్రప్రదేశనను నిలబెట్టే బాధ్యతను టిడిపి తీసుకుంటుందని తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సాగు, త్రాగు నీటి ప్రాజెక్టులను టిడిపి ప్రారంభించిందని, ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికి విభజన తర్వాత 2014 ఎన్నికలలో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్లామని ఐదేళ్లలో టిడిపి సాగునీటి రంగానికి 68వేల కోట్లు ఖర్చు చేసింది. నీటి లబ్యత ఉంటేనే ఏ ప్రాంతంలో అయిన పరిశ్రమలు విచ్చి అభివృద్ధి చెందుతుదన్నారు. అధికారంలో కి వచ్చిన తర్వాత ఐదేళ్లల్లో యువతకు 20 లక్షల ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెలా 3వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఇంట్లో చదివే ప్రతివిద్యార్థి తల్లి ఖాతాలో అమ్మకు వందనం ఫథకం ద్వారా 15వేలు అందిస్తామన్నారు. ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద ఏటా 1800 మంజూరు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి 3గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా అందజేస్తామన్నారు. అర్హులైన రైతులకు ఏడాదికి పంటసాయం క్రింద 20వేలు చొప్పున అందజేస్తామన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలోనమాట్లాడుతున్న పల్లె సింధూర

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే మా విజయాన్ని చేకూర్చుతాయి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సుప్రియ

**ధర్మవరం రూరల్, మార్చి 28 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పథకాలే మా విజయాన్ని చేకూర్చుతాయని ఎమ్మెల్యే సతీమణి సుప్రియ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు 16వ వార్డు, ఏడవ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. బలిజ కళ్యాణ మండపం వద్ద నుంచి ఇంటింటికి ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వె ంకటరామిరెడ్డి నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ కూడా లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి అభివృద్ధి చేస్తూ ఉంటే కొన్ని పార్టీల వారు బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వేయించి, ధర్మవరం ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరారు. అదే విధంగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ కేతాలోకేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాంరెడ్డి, షమీం బేగం, పట్టణ వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పట్టణ అధ్యక్షులు, సీనియర్, జూనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి



ఎరికల పాముల నాగరాజు (ఫైల్‌ఫోటో)

**చెన్నేకొత్తపల్లి, మార్చి 28 ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి గ్రామానికి చెందిన ఎరికల పాముల నాగరాజు(57) తాడిమర్రి మండల కేంద్రంలోని బిసి హాస్టల్‌లో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. పని నిమిత్తం తాడిమర్రి నుంచి స్వగ్రామమైన చెన్నేకొత్తపల్లికి ద్విచక్ర వాహనంలో బుధవారం రాత్రి 7:30 గంటల సమయంలో వస్తుండడగా నాగసముద్రం క్రాస్ వద్ద తారురోడ్డుపై ఏర్పడిన గుంతను గమనించక ద్విచక్ర వాహనంను గుంతలోకి వెళ్లనీయడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో తలకు, అలాగే ఊపిరి తిత్తులకు బలమైన గాయాలు కావడంతో ముందుగా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం బెంగుళూరులోని శ్రీనివాస ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం 5 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. మృతుడుకి భార్య పాముల వెంకటలక్ష్మి, పెద్దకుమారుడు మణికంఠ (17), రెండో కుమారుడు చరణ్(13) కూతురు వెంకటేశ్వరమ్మ కలదు.

# సహిత విద్యాపై టీచర్లకు, సూపర్వైజర్లకు అవగాహన



సహిత విద్యాపై టీచర్లకు,సూపర్వైజర్లకు అవగాహన

**కొత్తచెరువు మార్చి 28 ప్రభాతవార్త**

కొత్తచెరువు చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులకు, అంగన్వాడీ సూపర్వైజర్లకు సహిత విద్యాపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమీషనర్ ఫర్ ఎగ్జామీనేషన్ లాజర్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పదితరగతి పబ్లిక్ పరీక్షలలో అన్ని రకాల రాయితీలను ఇచ్చి పరీక్షలు రాయించడం .జరిగిందన్నారు. సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్‌బాబు మాట్లాడుతూ విజన్ 2025 ప్రాజెక్టను విజయవంతం చేయడానికి ప్రత్యేక అవసరాలు గల పిల్లలను డిజిటల్ టెక్నాలజీవైపు నడిపించాలన్నారు. గత సంవత్సరం ఈ సంవత్సరం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పూర్తి అంధత్వం గల పిల్లలు అవసరం లేకుండా డిజిటల్ టెక్నాలజితో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావడానికి విజయ ఘాధ ప్రస్తావించారు. భవిత కేంద్రంలో అందుతున్న ఫిజియోతెరఫి సర్వీసులు భవిత కేంద్రానికి వచ్చె పిల్లలకు ఇచ్చెటువంటి వివిధ రకాలైన అలవెన్స్ ల గురించి వివరించారు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యునిట్ నుంచి వచ్చినటువంటి ఇన్టిట్యూషనల్ అధికారి మహేష్ మాట్లాడుతూ బాల్య వివాహలను నిరోధించాలన్నారు. బాల్యవివాహలు చేసేవారికి లైంగిక దాడులకు పాల్పడేవారికి చట్టంలో ఏలాంటి శిక్షలు ఉన్నాయో కులంకుషంగా తెలియజేశారు. 21 రకాల వైకల్యాల గురించి భవిత కేంద్రం కార్యక్రమాల గురించి వివరించారు. అంగవైకల్య పిల్లలకు ఏఏ రకాల చట్టాలను మరియు యాప్ ఉపయోగపడతాయో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మహేష్, మురళి, సురేష్ వర్మ తదితరులు విచ్చేశారు.

# ఆంధ్రప్రదేశ్ నూతన ఉద్యోగుల సంఘం ఎంపిక



నూతనంగా ఏర్పడిన కార్యవర్గం

**పుట్టపర్తి టౌన్ మార్చి28, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల శ్రీ సత్యసాయి జిల్లా నూతన కార్యవర్గ సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలొని గణేష్ సార్కిల్ వద్ద గల షాదీమహల్ లో జిల్లాలోని ఉద్యోగుల సంఘం నాయకులు సమావేశంగా ఏర్పడి శ్రీ సత్యసాయి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షడిగా బివి భాస్కర్‌రెడ్డిని ,కార్యదర్శిగా జె మహెశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా కెవి నారాయణరెడ్డిని మరియు సభ్యులుగా నాగేంద్ర నాయక్, సుదర్శన్‌రాజు, చెన్నారెడ్డి, విశ్వతేజా, శ్రీనివాసులు, ఏమేనాయక్, శ్రీదేవి తదిదరులకు నూతన జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని తోటి ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా జిల్లాలో ఉద్యోగులకు ఎటువంటి సమస్య వచ్చిన సంఘం ముందుండి పోరాడుతుందని అదే విధంగా ప్రభుత్వం నుండి రామలసపి బకాయిలు తదితర వాటిపై పోరాడి ఉద్యోగుల పక్షాన నిలుస్తుందన్నారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు జిల్లా ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ హోదాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వడదెబ్బపై ప్రజలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

**పుట్టపర్తి రూరల్ మార్చి 28 ప్రభాతవార్త**

ప్రాథమికి ఆరోగ్యకేంద్రం పుట్టపర్తి పరిధిలొని జగరాజుపల్లిగ్రామంలో గురువారం వడదెబ్బ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ తగలకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. వీలైనంతవరకు ప్రయాణాలుకాని పనులు కాని ఉదయం పది గంటలలోపు మధ్యహ్నం 3 గంటల తర్వాత ఉండే విధంగా చూసుకొవాలని, కాటన్ దుస్తులు ధరించాలని, ప్రయాణంలో చొప్పులు, గొడుగు, నీరు తప్పనిసరిగా తీసుకెళ్లాలని తరచునీరు ఒఆర్‌ఎస్ ద్రావణం తీసుకెళ్లాలని, ఎవరైనా అస్వస్థకు గురైతే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని పొష్టిక ఆహరం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత గురించి తెలియపరిచి ప్రజల ఆరోగ్యవంతమైన జివనం గడపాలని కొరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరొగ్య అధికారి నగేష్, జిల్లా ఎకాడమిక్ సూపరైజర్ గోపి, అపర్ణ, ఆరోగ్య కార్యకర్తలు రాజశేఖర్, ఆశాకార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల విగ్రహప్రతిష్ట

**పుట్టపర్తి రూరల్ మార్చి 28 ప్రభాతవార్త**




పుట్టపర్తి మండల పరిధిలొని బత్తపల్లి గ్రామంలో సీతారామ, లక్షమన సమేత ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. గతంలో ఉన్న దేవాలయం తొలగించి అదేస్థానంలో 22 లక్షలతో నిర్మానాన్ని పూర్తి చేశారు. ఈ అలయానికి గ్రమస్తులు, ఉద్యోగాలలో వివిధ ప్రాంతాలలో ఉన్న వారి సహకారంతో నిర్మాణం చెపట్టారన్నారు. గురువారం గణపతి పూజ మండల పూజ, కలశ స్థాపన, ద్వజారోహన కార్యక్రమం నిర్వహించారు. నవగ్రహ పూజ, హోమం, క్షదాదివాసం నిర్వహించనున్నారు. శనివారం తెల్లవారుజామున బ్రహ్మ గడియలు ఉదయం 4 గంటలక విగ్రాహాల ప్రతిష్ట, ద్వజస్తంబ ప్రతిష్ట, అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవం, మహామంగళ హారతి నిర్వహించబడును అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారుని కావున ప్రజలు పాల్గొని దైవకృపకు పాత్రులు కావాలని బత్తపల్లి గ్రామ ప్రజలు కోరారు.

# సభను విజయవంతం చేయండి

**అగళి, మార్చి 28 ప్రభాతవార్త**

హిందూపురం వైఎస్ఆర్‌సిపి ఎంపి అభ్యర్థి శాంతమ్మ, మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పతోపాటు సత్యసాయి జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు నవీన్ నిశ్చల్‌లు శుక్రవారం మండల కేంద్రమైన అగళిలో జరిగే సమావేశానికి హాజరవుతారని కన్వీనర్ శ్రీ నివాస్, సచివాలయాల కన్వీనర్ మహేంద్రలు తెలిపారు. ఈ సమావేశం మండల కేంద్రమైన అగళి, ఎంపిడిఓ కార్యాలయం సమయంలో మధ్యాహ్నం 1 గంటకు నిర్వహిస్తామని ఈ సభకు నియోజక వర్గంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలతోపాటు మండలంలోని నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

06ATP28_06ATP28.qxd 28-03-2024 PM 11:26 Page 1



## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు

**బెలుగుప్ప, మార్చి 28 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో దుద్దేకుంట గ్రామంలో రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు కొడుకు హరికృష్ణ, రూప పెళ్లి వేడుకల్లో ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు విశ్వేశ్వర్‌రెడ్డి, శంకర్‌నారాయణలు హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు ఎంపిపి పెద్దన్న, త్రిలోక్‌నాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి పుష్పవతి, వైస్ ఎంపిపి వెంకటరెడ్డి, సర్పంచులు రామిరెడ్డి, రమేష్, రుద్రానంద, పెద్దన్న, ఎంపిటిసిలు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 28 ప్రభాతవార్త**



నూతన వధువరులతో అమిలినేని సురేంద్రబాబు, తదితరులు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు శ్రీనివాస కళ్యాణ మంటపం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మంటపం, కరణం భవన్‌లలో జరిగిన పలు వివాహ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరితో పాటు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి బాసటగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 28 ప్రభాతవార్త**



చెక్కును అందజేస్తున్న దృశ్యం

పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బద్దేనాయక్. పేదరికంతో విద్యకు దూరం కాకూడదు అన్న బద్దేనాయక్ నినాదం నేడు విద్యార్థులకు వరంగా మారింది. ఇందులో భాగంగానే కంబదూరు మండలం ఓబగానిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సిరాజ్ బాషా, మల్లికాబేగంలకు ఇద్దరు కుమార్తెలు మొదటి కుమార్తెకు వివాహం అయింది. రెండో కుమార్తె తస్లీమ్ అనంతపురం పట్టణంలో ఓ కళాశాలలో బి.ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతోంది. ఏప్రిల్ 15 నుంచి పరీక్షలు ఉన్నాయి. ఆ పరీక్షలు రాయాలంటే ఈ రోజు సాయంత్రం లోపల ఫీస్ కడితేనే అనుమతిస్తామని చెప్పగా ఫీజు కట్టలేని స్థితిలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను గురువారం సంప్రదించగా ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ నేరుగా కళాశాల అకౌంట్‌కు చెక్ ద్వారా రూ.22000 రూపాయలు జమచేసి రిసిప్ట్ విద్యార్థిని తస్లీమకు అంద జేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సరేష్, సాయినాథ్, లోకేష్, అచ్యుత్ పాల్గొన్నారు.

## జగన్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం



గడపగడపకు ప్రచారం చేస్తున్న మండల నాయకులు

**బెలుగుప్ప, మార్చి 28 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో బ్రాహ్మణపల్లి తాండాలో గడపగడపకి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామానికి సంబంధించిన సర్పంచు రమేష్, ఎంపిపి పెద్దన్న ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి జగన్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు అందిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తె లియజేస్తూ కరపత్రాలను పంపినీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి మద్దతివ్వాలని కోరారు. అందులో జగనన్న హయాంలో అగ్రవర్ణాలు కూడా న్యాయం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా కూడా జగన్‌మోహన్‌రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సిద్దంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి మండల నాయకులు అధ్యక్షులు చిన్నమచ్చన్న, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప, ఆవులన్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జేఎస్ఎ కన్వీనర్ శ్రీనివాసులు, ధనుంజయ, అనిల్, రాజు, గోపాల్‌నాయక్, రాఘవనాయక్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

**కంబదూరు,మార్చి 28,ప్రభాతవార్త**



ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్

ఏపీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్దం పేరుతో ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర చేపడుతున్నారు. సీఎం జగన్ గురువారం నంద్యాల జిల్లా ఎర్రగుంట్లలో ప్రజలతో మాట్లాడేందుకు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో అనంతపురం జిల్లా కంబదూరు మండలం కురాకులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం జగన్‌తో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నన్ను సర్పంచ్‌ను చేశారంటూ భావోద్వేదానికి గురయ్యారు. అనంతపురం జిల్లాలో సామాన్యులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించారని సీఎం జగన్‌కు సర్పంచ్ చంద్రశేఖర్ ధన్యావాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్,గ్లాస్‌ను చీపురతో ఉడ్చేసి మిమ్మల్ని సీఎంగా చేసుకుంటామన్నారు. పేదల హృదయాలు గెలచిన నిజమైన నాయకుడు మీరే అంటూ సీఎం జగన్‌ను ఆయన పొగడ్తలతో ముంచెత్తారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో : బండి క్రిష్టప్ప



వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హీరేహాళ్, మార్చి 28 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పలు వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గురువారం ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న ఇతర సభ్యులు, మిత్రులతో కలిసి బొమ్మనహాళ్ మండలం హరేసముద్రం గ్రామానికి చెందిన పూజారి వారి వివాహ ఆహ్వానం మేరకు హాజరై నూతన వధూవరులు జ్యోతి-కృష్ణమూర్తి, కాంతరాజు-పావనిలను ఆశీర్వదించారు. అనంతరం గుమ్మఘట్ట మండలం కరుసూరయ్యదొడ్డికి చెందిన పార్వతి ఓబన్నల ఆహ్వానం మేరకు పెళ్లి వేడుకలోన్ల పాల్గొని వధూవరులు హేమలత-తిప్పేస్వామిలను దీవించారు. శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన మద్దానయ్య వారి పెళ్లి పిలుపు మేరకు వివాహానికి హాజరై నూతన దంపతులు పూజ-హనుమంతు లను ఆశీర్వదించారు. అనంతరం మమత-వెంకటేశాచారి పిలుపు మేరకు రాయదుర్గం మండలం 74ఉడేగోళం మద్దానేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగిన పెళ్లిన్ల వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను రాజేష్-ఐశ్వర్యలను దీవించారు. అనంతరం రాయదుర్గం పట్టణానికి చెందిన లక్ష్మీదేవి గోవిందప్పల ఆహ్వానం మేరకు భంభంస్వామి ఆశ్రమంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు పవిత్ర-శశిధర్‌లను దీవించారు. ఈ నేపథ్యంలో వధూవరులతో మాట్లాడుతూ మీ పవిత్ర బంధం వందేళ్ల హాయిగా సాగిపోవాలని మీ దాంపత్య జీవితంలో చిన్న చిన్న సమస్యలను ఆధిగమిస్తూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన సూచించారు. మీ బార్యాభర్త బంధం మీ మిత్రులకు, మీ బంధువులకు, ముందు తరాల వారికి ఆదర్శం కావాలని ఆదర్శ దంపతుల్లా మీ జీవితం కొనసాగాలని ఆయన నూతన వధూవరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, అజయ్ టైలర్ రఘు, మిత్రులు గొల్ల గోపాల్, గాజుల భీమరాజులు ఉన్నారు.

## పెళ్లి రిసెప్షన్‌లో పాల్గొన్న వైసీపీ అభ్యర్థి మెట్టు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మెట్టు

**కణేకల్లు, మార్చి 28 ప్రభాతవార్త:**

మండలంలోని ఉడేగోళం గ్రామ వాస్తవ్యులు రామిరెడ్డి కుమారుడు వివాహ (రిసెప్షన్) కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి. వివాహ వేడుకల్లో పాల్గొని మూడుముళ్లతో ఏకమైన మీ జంట ఏ ఒడిదుడుకులు లేకుండా కలకాలం అన్యోన్యంగా ఉండాలని నూతన వధూవరులను దీవించారు. స్థానిక నాయకులు వైసీపీ శాసనసభ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రూరల్‌బ్యాంక్ మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, ఎర్రగుంట కేశవరెడ్డి, వేమన్న తదితరులు పాల్గొన్నారు.

## సహాయం చేయండి ప్రాణాలు నిలమెట్టండి

### దాతల సహాయం కోసం ఎదురుచూపులు.. సిపిఐ కొట్రేష్.

**కణేకల్లు, మార్చి 28 ప్రభాతవార్త:**



చికిత్స పొందుతున్న విద్యార్థి రామ్‌చరణ్

పేద విద్యార్థికి సాయం అందించి ప్రాణాలు నిలబెట్టాలని రాయదుర్గం నియోజకవర్గం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి కొట్రేష్ అభ్యర్థించాడు. రాయదుర్గం మండలంలోని 74ఉడేగోళం గ్రామంలో ఉన్న హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి హరిజన రామ్‌చరణ్ ప్రమాదవశాతఉ్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బళ్లారి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల మేరకు ఉడేగోళం గ్రామానికి చెందిన యోగేష్ వరలక్ష్మి దంపతుల కుమారుడు రామ్‌చరణ్ మార్చి 11వ తేదీన అనంతపురం హైవే దాటుతుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో విద్యార్థికి తలకు వైద్యులు చికిత్స చేసినా ఫలితం లేకపోవడంతో బళ్లారి ఆసుపత్రికి రేఫర్ చేశారు. విద్యార్థి కోమాలోకి పోవడంతో వైద్యానికి డబ్బులు లేక సతమతమవుతూ దాతల కోసం బళ్లారి ఓపిడిలో ఎదురుచూస్తున్నారు. ఆ విద్యార్థి నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి. తల్లి వికలాంగురాలు, తండ్రి మానసిక స్థితి సరిగా లేదు. మానవతా దృక్పథంతో తమకు తోచిన ఆర్థిక సహాయం చేయాల్సిందిగా కుటుంబ సభ్యులు దాతలను కోరుతున్నారు. రామచ్‌చరణ్ తల్లి హరిజన వలక్ష్మి ఫోన్ నెంబర్ 8247615405కి సాహాయం అందించాలని కోరారు.

## నీటి సమస్య పరిష్కారంకు కమాండ్ కంట్రోల్

**రాయదుర్గం, మార్చి 28 ప్రభాతవార్త**

పురపాలక సంఘం పరిధిలో నీటి సరఫరా సమస్యలు పరిష్కారం కొరకు మున్సిపల్ కార్యాలయం నందు ఉదయం 6గంటల నుండి సాయంకాలం 6గంటల వరకు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ ఫోన్ నెంబర్: 7995080758 మరియు జిల్లా కమాండ్ కంట్రోల్ నెంబర్: 9494096427ను ఏర్పాటు చేశామని మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ మరియు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సురేష్‌లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వేసవి కాలం నీటి ఎద్దడి పరిస్థితుల దృష్ట్యా ప్రజల విజ్ఞప్తులను స్వీకరించి సంబందిత సిబ్బంది ద్వారా నీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయడానికి కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

## చెక్ పోస్టును తనఖీ చేసిన ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటి కమిషనర్



చెక్ పోస్టును తనిఖి చేస్తున్న దృశ్యం

**కంబదూరు,మార్చి 28,ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న అంతరాష్ట్ర కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టును గురువారం ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటి కమిషనర్ నాగ మద్దయ్య ఆకస్మిక తనఖీ నిర్వహించారు. కంబదూరు సెబ్ పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో అక్రమంగా కర్ణాటక మద్యం రవాణా కాకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సెబ్ సీఐ తక్కి బాష, అనంతపురం సీఐ రమేష్, సెబ్ ఎస్ఐ వెంకటరత్నం తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టు కేశవపిళ్లె వర్ధంతి వేడుకలు



కేశవపిళ్లె చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 28 ప్రభాతవార్త**

పట్టణంలో గురువారం ప్రముఖ స్వాతంత్ర్య సమరమోధుడు పట్టు కేశవపిళ్లె 91వ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. స్థానిక కోట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆయన చేసిన పోరాటాల గురించి వివరించారు. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం జిల్లా రద్దు ప్రతిపాదనను ప్రజా ఉద్యమంతో ఆపివేయించారన్నారు. అదేవిధంగా మహిళల ప్రాణ సంరక్షణ కోసం పోరాడి హంపన్న స్మృతి చిహ్నం ఏర్పాటు, హంపన్నను చంపిన వారికి శిక్షపడేలా ఆయన కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కర్‌చౌదరి, హెచ్ఎం సుబాన్, ఉపాధ్యాయులు దేశాయ్ నాగరాజు, అన్వర్‌ఖాన్, జలజాక్షి, భార్గవి, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**గుత్తి, మార్చి 28 ప్రభాతవార్త**



మృతి చెందిన ఆదిలక్ష్మి

గుత్తి పట్టణ శివారులోని బాచుపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదిలక్ష్మి అనే మహిళ మృతి చెందింది. వివరాలు ఇలా వున్నాయి. పెద్దవడుగూరుకు చెందిన బాబు, ఆదిలక్ష్మి దంపతులు నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం కటారికొండ గ్రామంలో జరిగిన బంధువుల వివాహానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు మోటర్‌సైకిల్‌పై పెద్దవడుగూరుకు వస్తుండగా గుత్తి పట్టణ శివారులోని బాచుపల్లి సమీపంలోకి రాగానే ఐచర్ వాహనం మోటర్‌సైకిల్‌ను ఢీ కొంది. ఈ సంఘటనలో ఆదిలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా భర్త బాబు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన బాబును 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## పింఛన్లపై అవగాహన సదస్సు



సూచనలు ఇస్తున్న మండల అభివృద్ధి అధికారి సుబ్బరాజు

**బెలుగుప్ప, మార్చి 28 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సుబ్బరాజు, 14 గ్రామాల సచివాలయ పంచాయితీ కార్యదర్శిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏప్రిల్, మే, జూన్‌లకు సంబంధించిన పింఛన్లపై ఎన్నికల నియమావళిపై మీరు పింఛన్లు పంపిణీ చేసే సమయంలో అందరికీ మంజూరు చేయాలని ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని వారికి తెలిపారు.

## గుడిపల్లిలో కన్వినర్ అధ్వర్యంలో తెదేపా ప్రచారం



ప్రచారం చేస్తున్న మండల కన్వినర్ శ్రీరాములు

**బ్రహ్మసముద్రం మార్చి 28 ప్రభాతవార్త,**

మండంలోని గుడిపల్లి.గుడిపల్లి గొల్లలదొడ్డి గ్రామాలలో తెదేపా మండల కన్వినర్ శ్రీరాములు అధ్వర్యంలో అమిలినేని సురేంద్రబాబు అల్లుడు రాహుల్‌తో పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి సురేంద్రబాబుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి వాటిద్వారా ప్రజలకు జరిగేమేలును కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోనాపురం మల్లికార్జున, గొంచిరెడ్డిపల్లి వన్నూరుస్వామి, చిత్తప్ప, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో మాజిమంత్రి పల్లె

**పుట్టపర్తి టౌన్ మార్చి28ప్రభాతవార్త**

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిధిగా మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల పక్షపాతి చంద్రబాబునాయడని, ముస్లిం మైనారిటీలకు టిడిపి తోనె తగిన గుర్తింపు ఉంటుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో షాదీఖానా ఈద్గ మసీదుల మరమ్మత్తులకు అధిక నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే ఇమాం లకు ప్రతినెల గౌరవవేతనం ఇచ్చిన చరిత్ర చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వెనుకబడిన ముస్లిం మైనారిటీలకు ప్రత్యేక ప్రణాళిన రూపోందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు వాల్మికి రాయాంజినేయులు, బిల్డర్ మహమ్మద్ రఫి, మాజిమున్సిపల్ చైర్మెన్ బెస్త చలపతి, టిడిపి నాయకులు ఉమాపతి, బేకరి నాయుడు, పుల్లప్పనాయుడు, మాల మనోహర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనారిటి నాయలకులు అబ్దుల్లా పాల్గొన్నారు.

## మంత్రి శివరాజ్ తంగడిగి వ్యాఖ్యలపై బీజేపీ యువమోర్చా డిమాండ్

**బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి శివరాజ్ తంగడిగి ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ మోదీ.... మోదీ.... అంటూ కేకలు వేసే వారిపై చెంప పగలగొట్టాలని చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపాయి. దీనినే ఎన్నికల ప్రచార హస్త్రంగా తీసుకొని ప్రజల వద్దకు వెళ్తున్నట్లు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వై.విజయేంద్ర ప్రకటించారు. బళ్లారి నగరంలో జిల్లా బీజేపీ యువమోర్చకు చెందిన కార్యకర్తలు జిల్లాధికారి కార్యాలయం ఆవరణలో గురువారంనాడు ప్రతిఘటన చేపట్టారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ పట్ల మంత్రి శివరాజ్ తంగడిగి అగౌరవంగా, హేళనగా మాట్లాడడం ఖండనీయమని, ఆయనపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాధికారి కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి అడవిస్వామి, రాఘవేంద్రలు మంత్రి శివరాజ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో యువ మోర్చా నాయకులు ఎంఎస్ అంబన్న, సుదర్శన్‌రెడ్డి, అరుణ్‌బాలచంద్ర, అంజిని, నవీన్, గిరీష్, జిల్లా పదాధికారులు, యువమోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదానం

### -ఎక్సైజ్ ఎస్ఐ ఎన్.సత్యనారాయణ సామాజిక సేవ



అనాథ పిల్లలకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త**

కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరులో ఎక్సైజ్ ఎస్ఐగా పనిచేస్తున్న ఎన్.సత్యనారాయణ తన తండ్రి దివంగత ఎక్సైజ్ విశ్రాంత ఎస్ఐ ఎన్.సాయినాథ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఉరవకొండ పట్టణంలో అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని అనాథ పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నాదాత కుటుంబ సభ్యులు కిరణ్మయి, ఆశ్రమ వ్యవస్థాపకులు ఫాస్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో బాల్య వివాహాలను అడికడుదాం..!

### -బాలలపై జరిగే లైంగిక దాడులను నిర్మూలించడం అందరి బాధ్యత
### -అవగాహన కార్యక్రమంలో బాలల సంరక్షణ సమితి బాధ్యులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా బాలల సంరక్షణ సమితి సోషల్ వర్కర్ వెంకటకుమార్

**ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త**

బాల్యవివాహాలు అన్న సామాజిక రుగ్మతవల్ల బాలికల భవిష్యత్తు అంధకారంలో నెట్టబడుతోందని అందరూ సమిష్టిగా కృషి చేసి బాల్య వివాహాలను అడికడుదామని జిల్లా బాలల సంరక్షణ సమితి సోషల్ వర్కర్ వెంకటకుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం పీడీ బి.ఎస్.శ్రీదేవి పర్యవేక్షణలో సెక్టార్ మీటింగ్ జరుగగా బాలల సంరక్షణ సమితి మహిళలకు బాల్య వివాహాల నిలుపుదల చట్టం 2023 జీఓ ఎంఎస్ నంబర్లు 31, 39 గూర్చి, బాలలపై జరిగే లైంగిక దాడులను అరికట్టడంపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ సమితి సోషల్ వర్కర్ వెంకట్‌కుమార్, సూపర్‌వైజర్లు ఉమారాణి, విజయ్‌కుమారి, హసీనా, ఔట్రీచ్ వర్కర్ రమాదేవి మాట్లాడుతూ ఒక మొక్క ఎదుగుదలకు మనం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటామని బలంగా, ఆరోగ్యంగా ఎదిగాక దాని నుండి ప్రతిఫలాన్ని ఆశిస్తామని అలాంటిది చిన్న పిల్లలకు ఎదిగీ ఎదగకుండా బాల్య వివాహాలు జరిగిపోతున్నాయని దీంతో వారి జీవితాలు నాశనమవుతున్నాయని వాటిని అరికట్టడానికి ప్రతిఒక్కరూ నడుం బిగించాలన్నారు. నారీ శక్తి తలచుకుంటే సాధ్య ం కానిది ఏదీ లేదని పిల్లల హక్కులను కాపాడటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. బాల్య వివాహాలవల్ల అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని వారికి కలిగే సంతానం కూడా ఎన్నో సమస్యలను ఎదర్కోవాల్సి వస్తుందన్నారు. బాల్య వివాహాల నిర్మూలణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బాల్య వివాహాల చట్టం గూర్చి అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 చైల్డ్ లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ కో ఆర్డినేటర్ కల్పన, టైపిస్టు ధన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీ యోజనలే కాంగ్రెస్‌కు పెద్ద శక్తి

### - బళ్లారి క్షేత్రంలో కాంగ్రెస్ ముందు శ్రీరాములుకు ఓటమి తప్పదు.... మంత్రి బి.నాగేంద్ర



మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర

**బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జారీలోకి తెచ్చిన గ్యారంటీ యోజనలే లోక్‌సభ ఎన్నికల్లో మా అభ్యర్థుల గెలుపుకు పెద్ద శక్తి అవుతుందని రాష్ట్ర యువజన సేవలు, క్రీడాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర తెలిపారు. తన నివాసంలో గురువారంనాడు తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన గ్యారంటీ యోజనల ప్రయోజనం హెచ్చుగా మహిళలకు లభించింది. మహిళా ఓటర్లలో ఈ యోజనలు కాంగ్రెస్ పరంగా మొగ్గు చూపేందుకు దోహద పడుతుందని చెప్పారు. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా కొంతమంది మహిళలకు గ్యారంటీ యోజనల లబ్ధి పొందకపోవడం జరిగింది. త్వరలోనే ఈ సమస్యలు చక్కదిద్ది మిగతా మహిళలందరికీ గ్యారంటీ యోజనల ప్రయోజనం చేకూర్చడం జరుగుతుందన్నారు. నారీశక్తి, గృహలక్ష్మి, గృహజ్యోతి యోజనలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిమానం పొందిన గ్యారంటీ యోజనలుగా ఉన్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 23 క్షేత్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ పతాకం ఎగురవేస్తారని చెప్పారు. మోదీ చెబుతున్న అబద్ధపు హామీలను ప్రజల ముందు చెబుతామని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం ఉన్నదన్నారు. బళ్లారి లోక్‌సభ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థిగా ఇ.తుకారాం పేరు దాదాపు ఖరారయ్యింది. అధీకృత ప్రకటన మాత్రమే వెలువడాల్సి ఉన్నదని తెలిపిన ఆయన, టికెట్ల పంపిణీలో ఈసారి యువకులు, మహిళలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు, రాష్ట్రంలో ఈ ఎన్నికల ఫలితాలు మొత్తం దేశమే రాష్ట్రంవైపు చూసేలా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గాలి జనార్ధన్‌రెడ్డి సొంత పార్టీని వీడి బీజేపీతో జత కట్టడం పట్ల కాంగ్రెస్‌కు ఎలాంటి భీతి లేదని, 100 మంది జనార్ధన్‌రెడ్డి లాంటివారు బీజేపీలో చేరినా కాంగ్రెస్‌కు నష్టం ఏమీ ఉండదని చెప్పారు. శ్రీరాములు లోక్‌సభ క్షేత్రం బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయడం చూస్తుంటే మరొకసారి క్షేత్రం ఓటర్ల చేతిలో ఓటమి చెందడం ఖాయమని అనిపిస్తున్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి నాగేంద్ర చెప్పారు.

## యునైటెడ్ ఛాంపియన్స్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ

**గుత్తి, మార్చి 28 ప్రభాతవార్త**

పట్టణంలోని రాష్ట్ర స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు శ్రీనివాసబాబు తెలిపారు. వారం రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 20కిపైగా టీంలు పాల్గొననున్నాయన్నారు. విజేతలకు 50 వేల నగదు, రన్నర్స్‌కు 30 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతులు అందచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, సురేష్, జోషి, గంగాధర్, శివ, వేదమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

05ATP28_05ATP28.qxd 29-03-2024 AM 12:33 Page 1



# టిడిపిని మడత పెట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం

## - వైసిపి నాయకుల విమర్శ

గాండ్లపెంట, మార్చి 28, ప్రభాతవార్త: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీని మడతపెట్టి మూలన కూర్చోబెట్టడానికి రాష్ట్ర ప్రజలు ఇప్పటికి సిద్ధం అయ్యారని కేవలం జెండాలు జత కట్టి గెలుపు తమదేనని మేకపోతు గాంభీర్యాన్ని గుంపు పార్టీలు ప్రదర్శిస్తున్నాయని వైసిపి నాయకులు విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న వైసిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు వచ్చే ఫలితాలు టిడిపి నాయకులకు ఈ పాటికి కనులకు కనపడుతున్న కేవలం గెలుపును అపుకోలేక, ఓటర్లకు ప్రసన్నం చేసుకోలేక వ్యక్తిగతంగా వైసిపి పార్టీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడం ప్రారంభించి వారి విలువలను కోల్పోతున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రస్తుతం వైసిపి పార్టీ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు చేసిన తప్పిదాలు ఏమైనా ఉంటే ధైర్యంగా ఆదారాలతో ఆరోపిస్తే తాము తప్పు చేశామని అంగీకరిస్తామన్నారు. కేవలం ప్రజలను మభ్యపేట్టి పబ్బం గడుపుకునే విధంగా ప్రెస్ మీట్‌లు పెడితే ప్రజల ముందు చరిత్ర హీనులుగా మిగిలి పోతారని వారు విమర్శించారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబు తప్పుడు హామిలతో అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాల పాలన, ప్రస్తుతం జగన్ పాలనపై రెఫరండానికి సిద్ధమై ప్రజలే న్యాయ నిర్ణేతలుగా చర్చకు వెల్దామని అప్పుడు ఎవరి పాలన బాగుందో ప్రజలు నిర్ణయిస్తారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్నేహ పూర్వక రాజకీయాలు విమర్శలు చేయాలని అనవసరపు ఆరోపణలు ఇకముందు చేస్తే సహించేది లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పి కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్, వైసిపి రాష్ట్ర బీసీ కార్యదర్శి నరసింహగౌడ్, ఎంపిపి తాతాం జగన్, మండల కన్వీనర్ గజ్జల రవీందర్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కదిరి నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షుడు సూర్యానారాయణరెడ్డి, వైసిపి నాయకులు రామానుజన్‌రెడ్డి, పామిడి ఇక్బాల్, గోపాల్ నాయక్, మేకల నరసింహులు, కోండయ్య, పవన్, ఎస్.జే.మైనుద్దీన్, బహుద్దీన్, ముజాహిద్, ఇలియాస్, గడ్డం ఓబులరెడ్డి, నాగరాజు, నటరాజ్, అజాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 4 కుటుంబాలు వైసిపిలో చేరిక



వైసిపిలో చేరిన వారితో సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్(పెద్దపప్పూరు), మార్చి 28 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చిన్నఎక్కలూరు గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి, అశ్మిత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలు టిడిపి వీడి యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా సాయిప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు.

## సింహవాహనంపై విహరించిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి



సింహవాహనంపై శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి

యల్లనూరు, మార్చి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు సింహవాహనంపై మెయిన్‌బజార్, కోటవీధిలో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## చిన్నఎక్కలూరు గ్రామంలో పర్యటించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి




పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్(పెద్దపప్పూరు), మార్చి 28 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చిన్నఎక్కలూరు గ్రామంలో గురువారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లోనమరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహవేడుకకు హాజరైన సాయిప్రతాప్‌రెడ్డి



వధూవరులతో సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు, మార్చి 28 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలం దిమ్మగుడి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త చౌడప్ప కుమారుని వివాహానికి గురువారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ వేడుకలో ఆయనతో పాటు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

పుట్లూరు, మార్చి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో నీటి కొళాయి విషయంలో నాగలక్షుమ్మ అనే మహిళను తన బావ నడిపి ఓబులేసు గొడవపడి రాయితో కొట్టి గాయపరిచాడన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

## మాజీమంత్రి శైలజానాథ్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పుట్లూరు, మార్చి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి శైలజానాథ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణునారాయణ, ఆదినారాయణ, రామ్మోహన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి తలెత్తరాదు

### - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 28 ప్రభాతవార్త

వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వేసవిలో తాగునీటి సరఫరాపై జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిపిఒ ప్రభాకర్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఒలు, ఏఇలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి ఎదురుకాకుండా చూడాలన్నారు. జిల్లాలో 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటిం చడం జరిగిందని, క్షేత్రస్థాయిలో భూగర్భజలాలు అడుగంటిపోయాయని, వచ్చే రెండు, మూడు నెలలు చాలా అప్రమత్తంగా వుండాలన్నారు. బిఎబిఆర్ తాగునీటికి ప్రధాన వనరుగా వుందని ఉన్న నీటిని చాలా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. జిల్లాలో పైపులైన్ లీకేజి, అనదపు వాల్ డిపాల్ట్స్‌ని అరికట్టడం, స్కీమ్స్ పనిచేసేలా చేయడం, జల్ జీవన్ మిషన్ పనులు చేపట్టడం ఎప్పటికప్పుడు చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో 38.28 కోట్ల నిధులు అందుబాటులో వున్నాయన్నారు. అధికారుల పర్యవేక్షణ లేక నీటి ఇబ్బంది ఎక్కడా తలెత్తకూడదని, ఎక్కడైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రాయదుర్గం, ఉరవకొండ ప్రాంతాల్లో నీటి సమస్యపై ఫిర్యాదులు వస్తున్నాయని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. నీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, మండల, పట్టణ ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, వీటిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. చివరి ఇళ్ల వరకు తాగునీటి సరఫరా చేయాలని, చివరి ఇళ్ల వరకు నీరు సరఫరా అవుతోందా లేదా అనేది పరిశీలన చేయాలన్నారు. సేవ్ వాటర్ క్యాంపెయిన్ చేపట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చాలా చోట్ల నిధులు అందుబాటులో వున్నా ఉపయోగించడం లేదని, నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. తాగునీటి కోసం విద్యుత్ కనెక్షన్లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇతో నిత్యం సమన్వయం చేసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అప్రమత్తంగా వుంటూ అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఇహషాన్‌బాష, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ జవహర్‌కుమార్,

## ఉత్తమ రీతిలో వైద్యసేవలతో ఉత్తమ వైద్యులుగా రాణించాలి

### - విమ్స్ వైద్యకళాశాల 63వ స్నాతకోత్సవంలో డాక్టర్ చంద్రమోహన్

బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త; మెడిసిన్ పూర్తి చేసిన వైద్య విద్యార్థులు సమాజంలో ఉత్తమ రీతిలో వైద్యసేవలు అందించాలని తమిళనాడు ప్రభుత్వపు పీడబ్ల్యూడీ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రమోహన్ పిలుపునిచ్చారు. విమ్స్ ఆస్పత్రి సభా భవనంలో గురువారం జరిగిన విజయనగర వైద్యకీయ విజ్ఞాన సంస్థ 63వ పదవీ సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వైద్యకీయ వృత్తిలో పాల్గొనేవారు ఆ రంగానికే పరిమితంగాకుండా బాహ్య ప్రపంచాన్ని కూడా శ్రద్ధతో అన్వేషించే కార్య ప్రవృత్తిని పెంపొందించుకోవాలని సూచించారు. వైద్య కోర్సు పూర్తి చేసిన వారు మీరు ఎంత దూరం వచ్చారనే విషయమై గర్వం పొందాలని, అదేవిధంగా ఎంత ఎత్తుకు ఎదగాలనే విషయమై నమ్మకం పెట్టుకొని జన సామాన్యులకు ప్రామాణిక సేవలు ఇవ్వడం ద్వారా తమ కర్తవ్యాన్ని సంతోషంగా నిర్వర్తించాలని హితబోధ చేశారు. మెడికల్ విద్యార్థులు గుండె నిండా ధైర్యం, మనసులో నమ్రత, అచెంచెల సంకల్పంతో ప్రజలకు సేవ చేసేందుకు నిరంతరం కొనసాగాలని పిలుపునిచ్చారు. జిల్లాధికారి, విమ్స్ పాలకమండలి సభ్యుడు ప్రశాంత్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ వైద్యులు, రోగులతో ఉత్తమ రీతిలో స్పందించి ఓపికతో వారితో వ్యవహరించడం వైద్యుల ప్రథమ కర్తవ్యమని, సహాయ సహకారాల మనోభావం వైద్యుల్లో ఉండాలని, ఉత్తమ వైద్యులుగా సమాజంలో రాణించాలని చెప్పారు.

# ఒరిగింది..విరిగిందా..గోవిందా..!

ఃరాయలచెరువు స్టేషన్‌రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదం

యాడికి(తాడిపత్రి), మార్చి28, ప్రభాతవార్తః నిర్లక్ష్యం వీడని విద్యుత్తు అధికారుల తీరుతో స్థానికులు 'దినదినగండం నూరేళ్ల ఆయుష్షు' అనే చందంగా జీవనం సాగిస్తున్నారు. మండల పరిధిలోని రాయలచెరువు రైల్వే స్టేషన్ రోడ్డులో ఓ పురాతనమైన వృక్షం విద్యుత్తులైనుపై ఒరిగి ఉండటంతో అది ఎప్పుడు విరుగుతుందోనని ఈ దారిగుండా ప్రయాణించే రైల్వే ప్రయాణీకులు, గ్రామస్థులు, స్థానికులు హడలిపోతున్నారు. ప్రమాదకరంగా మారిన వృక్షపు ప్రధానకొమ్మలనైనా తొలగించమని విద్యుత్తు ఏఈకి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఒరిగిన చెట్టు విరిగిందా ప్రాణాపాయం తప్పదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాయలచెరువులోని ఎస్బీఐ ఎదురుగా ఉన్న కొట్టాల్లో ఇళ్ల మీద అడుగు ఎత్తులో హెచ్‌టీ లైను ఉందని, దాన్ని పక్కకు తొలగించమని స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, నగరూరు రోడ్డులోని గుండం వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్తు స్తంభం రహదారికి అడ్డంగా మారిందని విన్నవించినా విద్యుత్తు అధికారులు పెడచెవిన పెడుతున్నారని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు ఉన్నతాధికారులైనా ఈ విద్యుత్తు సమస్యలపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.



చెట్టుమీదుగా దారిపొడవునా సాగిన విద్యుత్తు తీగలు



స్టేషన్ రోడ్డులో విద్యుత్తు స్తంభం మీదికి ఒరిగిన చెట్టు

## శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



శ్రీలక్ష్మీనరసింహస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం స్వాతినక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం స్వాతినక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశ్వక్సేనారాధన, వాసుదేవపుణ్యాహవాచనము, నవకలశస్థాపన, తిరుమంజనసేవ, ప్రాకారోత్సవం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## న్యూ వికాస్ పాఠశాలలో ఇఫ్తార్‌విందు



ముస్లింలకు భోజనం వడ్డిస్తున్న న్యూ వికాస్ పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, రజిత

యాడికి, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో గురువారం జామియా మసీదులోని ముస్లిం సోదరులకు న్యూ వికాస్ పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ ఇఫ్తార్ విందు ఇచ్చారు. కూర్మాజిపేట డ్రైవర్ ఖాజా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులు అకుంఠ దీక్షతో కఠిన ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్నారు. ఉపవాసదీక్ష విరమణ సందర్భంలో వారితో పాటు హిందువులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఇందులో భాగంగా న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, రజితలు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ముస్లిం సోదరులతో పాటు రవికుమార్‌రెడ్డి, శేషానందరెడ్డి, అల్లాబకాష్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి..గెలిపించండి

### - ప్రజాసేవకు పూర్తిగా అంకితం అవుతా
### - శింగనమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

యల్లనూరు, మార్చి 28 ప్రభాతవార్త



ప్రచారంలో పాల్గొన్న వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు

నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తనను గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారని నియోజకవర్గం ప్రజలు ఆదరించి గెలిపించాలని శింగనమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. మండలంలోని నీర్జాంపల్లి, లక్షుంపల్లి, దంతలపల్లి, గడ్డంవారిపల్లి, లింగారెడ్డిపల్లి, మల్లాగుండ్ల గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో పార్టీ శ్రేణులు నీరాజనం పలుకుతూ స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియచేస్తూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ నిరుపేదలకు తోడుగా సామాజిక న్యాయాన్ని చేతల్లో అమలు చేసి చూపిస్తున్న ప్రభుత్వం మనదేనన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ పేదలందరికీ కులం, మతం, రాజకీయం చూడకుండా సామాజిక న్యాయం చేసిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు తప్పుడు వాగ్ధానాలు చేసి ప్రజలను మోసం చేశారన్నారు. మళ్లీ అదేవిధంగా 2024లో అధికారంలోకి రావడానికి గతంలో చెప్పిన వాగ్ధానాలను పదేపదే ప్రజలకు చెబుతూ మళ్లీ మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు ప్రతాప్‌రెడ్డి, పురుషోత్తంనాయుడు, నాగలింగేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

యాడికి, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని ఎరువుల దుకాణాలను గురువారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. శ్రీశ్రీనివాస ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో ఎరువులు, పురుగుమందుల నిల్వలు, రికార్డులను పరిశీలించి 1.50 లక్షల రూపాయల ఎరువులకు సంబంధించి రికార్డులు సరిగా లేని కారణంగా నిలుపుదల ఉత్తర్వులు జారీ చేయడమైంది. గ్రోమోర్ ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలని, ఇవ్వని పక్షంలో లైసెన్స్‌లు రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎస్ఐ ఫణీంద్ర, ఎఇ వాసుప్రకాష్, మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



హాజరైన విద్యార్థులు

తాడిపత్రిరూరల్, మార్చి 28 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఓటు నమోదుపై విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం కార్యక్రమం కింద భాగంగా తాడిపత్రి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌రెడ్డి, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నోడల్ ఆఫీసర్, ఎంఇఒ-1, ఎంఇఒ-2ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఓటు యొక్క ప్రాధాన్యత, ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఒఎ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



రాజకీయపార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, మార్చి 28 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రాజకీయ పార్టీల నాయకులకు అధికారులు సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మల్లికార్జునస్వామి, ఎంపిడిఒ దస్తగిరిలు రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికకు సంబధించి ఏమైనా సమావేశాలు, ఇతరత్రా అంశాలకు సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, ఆర్ఐ కిట్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం యాత్రకు తరలివెళ్లిన తెలుగుతమ్ముళ్లు



ప్రజాగళం యాత్రకు తరలివెలుతున్న టిడిపి నాయకులు

పుట్లూరు, మార్చి 28 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గురువారం నిర్వహించిన ప్రజాగళం యాత్రకు పుట్లూరు మండలం నుండి తేదేపా శ్రేణులు దాదాపు 50 వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో తేదేపా అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇస్తామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి, ఎల్‌కె చెన్నారెడ్డి, సత్యంరెడ్డి, పవన్‌రెడ్డి, రంగయ్య, గోపాల్‌రెడ్డి, మునిరెడ్డి, శివనారాయణరెడ్డి, గోవర్ధన్‌రాజు, మల్లికార్జునరెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

